# భారీ మెజార్టే ధ్యేయంగా పనిచేద్దాం..

**రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూపతిరెడ్డి, రాష్ట్ర నాయకుడు శేఖర్‌గౌడ్**



మనోహరాబాద్‌లో కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్న రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూపతిరెడ్డి

మనోహరాబాద్, నవంబర్ 7 : నిరుపేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని, 60 ఏండ్ల ప్రతిపక్షాల పాలనలో జరుగని అభివృద్ధిని తక్కువ సమయంలోనే అభివృద్ధి చేసి గ్రామాలను ఆదర్శంగా నిలిపారని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పన్యాల భూపతిరెడ్డి, రాష్ట్ర నాయకుడు శేఖర్‌గౌడ్ అన్నారు. మనోహరాబాద్ మండలం రామాయిపల్లి అతిథి గృహంలో మండలాధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి లబ్ధిదారులకు అందించిన ఏకైక సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రతన్‌లాల్, ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఎంపీటీసీ లతావెంకట్‌గౌడ్, ఉప సర్పంచ్ మహేందర్‌గౌడ్, నాయకులు పెంటాగౌడ్, రమేశ్, భిక్షపతి, నరేందర్‌గౌడ్, నర్సయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యువత

## తూప్రాన్‌లో ఇంటింటి ప్రచారం..

తూప్రాన్, నవంబర్ 7 : సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్ అన్నారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో వివిధ పార్టీలకు చెందిన 30 మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం 9వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తూప్రాన్ మున్సిపాలిటీలోని 9 వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి..



చేగుంటలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, నేతలు

- దుబ్బాకను అన్నింటా అభివృద్ధి చేసుకుందాం
- మేలు చేసే పార్టీకి పట్టం కడితే మరింత అభివృద్ధి
- బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేయడం చాలా బాధాకరం
- దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి తనయుడు కొత్త పృథ్వీరెడ్డి

చేగుంట, నవంబర్ 7 : దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్న కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని, దుబ్బాక నియోజక వర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్న దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలుపించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు కొత్త పృథ్వీరెడ్డి అన్నారు. చేగుంటలో మంగళవారం నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలు నమ్మొద్దన్నారు.

### కత్తి దాడి చాలా బాధాకరం..

దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో కత్తిదాడి చాలా బాధాకరమని, మంచి చేసే వ్యక్తిపై దాడి జరగడం దురదృష్టకరమన్నారు. ఆయన వెంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, జీవన్ రెడ్డి,మోహన్‌రెడ్డి, నాయిని రాజ్‌గోపాల్, వెంకట నర్సింహరెడ్డి, నారాయణరెడ్డి,తానీషా, అంజిరెడ్డి, ఎర్ర యాదగిరి, సోమ సత్యనారాయణ, రవి, ఆలీ, నదీం, క్రాంతి, నరేశ్, ఎంపీటీసీలు గణేశ్, నవీన్, బక్కి రమేశ్, వెంకటి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన గొల్లపల్లి ఉప సర్పంచ్

బీజేపీకి చెందిన గొల్లపల్లి ఉప సర్పంచ్ అనసూయవెంకటస్వామితో పాటు చేర్యాల మహేందర్ రెడ్డి తదితరులు, బీజేపీ పార్టీకి రాజీనామా చేసి ఎంపీపీ, జడ్పీటీసీ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.



చేగుంట బుడగ జంగాల కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ గొల్లపల్లి ఉప సర్పంచ్ అనసూయ వెంకటస్వామి, నేతలు

# అలరించిన జానపద నృత్యాలు



చేగుంట జిల్లా పరిషత్ పాఠశాలలో జనపద నృతాలు చేస్తున్న బాలికలు

చేగుంట, నవంబర్ 7: జనపద నృతాలతో విద్యార్థులకు దేశభక్తి పెంపొందుతుందని చేగుంట జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం నీరజ అన్నారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన చేగుంటలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం మండలస్థాయి జానపద పోటీలను నిర్వహించగా, పథమ స్థానంలో చేగుంట పాఠశాల, రెండో స్థానంలో కరీంనగర్ పాఠశాల విద్యార్థులు నిలిచారు. నిర్వాహకులుగా ఆంజనేయులు, వెంకటేశ్, జడ్జిలుగా సుమతి, రామకృష్ణ, శ్రీనివాస్ వ్యవహరించారు. కార్యక్రమంలో చల్ల లక్ష్మణ్, శారద, సలోమి, రాధ, సరస్వతి, శ్రీవాణి, శంకర్‌సింగ్‌రాథోడ్, చక్రధర్, సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఈతకు వెళ్లిన యువకుడు మృతి

చేగుంట, నవంబర్7: చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన చేగుంట మండల పరిధిలోని చందాయిపేట దేవుని చెరువులో మంగళవారం చోటు చేసుకున్నది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని మక్కరాజిపేట గ్రామానికి చెందిన లక్ష్మణ్ బాలమణి హైదరాబాద్‌లో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. భానుప్రసాద్ (17) ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నాడు, అమ్మమ్మగారి ఊరైన చందాయిపేట గ్రామంలో జరగుతున్న దుర్గామాత జాతరకు వచ్చి గ్రామ సమీపంలోని దేవుని చెరువులో ఈత కొట్టడానికి వెళ్లాడు. నీట మునిగి మృత్యువాత పడ్డాడు. స్థానికుల సాయంతో చెరువులో మునిగి మృతి చెందిన భానుప్రసాద్ మృతదేహాన్ని బయటకు తీశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



భానుప్రసాద్ మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబసభ్యులు